క్లుప్తంగా

ముగిసిన జాతర



కన్నాయిగూడెం: మండలంలోని ఐలాపూర్‌లో నిర్వహించిన సమ్మక్క–సారలమ్మ జాతర శనివారం ముగిసింది. సాయంత్రం పూజారుల సంఘం అధ్యక్షుడు మల్లెల్ల రవి, రాజు, సంపత్, మోహన్ రావు, సమ్మయ్య సర్వాయి అమ్మవార్లను వనంలోకి తీసుకెళ్లారు. మల్లెల యాదగిరి, రాఘవయ్య, లక్ష్మయ్య, శివ వడ్డెలు, చొక్కారావు, రాంబాబు, వినోద్, యూత్ అధ్యక్షుడు సురేష్, నాగేష్ తదితరుల పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ కేంద్రం పరిశీలన



వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని తహసీల్దార్ గూడూరు లక్ష్మణ్ శనివారం పరిశీలించారు. 2015కు ముందు ఆధార్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్‌ఐ కాట రాజు, ఉప సర్పంచ్ కోటేశ్వరావు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి



ఏటూరు నాగారం: భాషా పండిత ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని భాష పండితుల సంఘం నాయకులు శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పబ్బు వెంకటేశ్వర్లు, జట్టి సుభాష్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల్లో పని చేస్తున్న భాష పండితులకు ప్రభుత్వం పదోన్నతులు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భాషోధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మయ్య, బానోత్ విజయ్, పల్లె నాగరాజు, సిందే రాజేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సేవారత్న అవార్డు అందజేత

వెంకటాపురం(ఎం): హైదరాబాద్‌లో స్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు పోలోజు రామ్మూర్తి సేవారత్న నేషనల్ అవార్డును అందుకున్నారు. జర్నలిజం రంగంలో జిల్లాలో కొన్నేళ్లుగా నిస్వార్థంగా సేవలు చేస్తున్న రాంమూర్తి సేవలు గుర్తించిన స్ఫూర్తి సర్వీసు సొసైటీ ఫిలిం ఛాంబర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, సామాజిక సేవకులు శ్రీ గూడూరి చెన్నారెడ్డి, మానవ హక్కుల కమిటీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, సంస్థ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ గార్ల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. రామూర్తికి అవార్డు రావడంతో మీడియా మిత్రులతో పాటు స్వగ్రామం లక్ష్మీదేవిపేట గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు వరం కల్యాణలక్ష్మి

చిట్యాల: పేదలకు కల్యాణలక్ష్మి పథకం వరమని సర్పంచ్ భాస్కర్ అన్నారు. మండలంలోని అందుకుతండా గ్రామంలో శనివారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం భారతదేశంలోనే ఆదర్శ నియమన్నారు. ఎన్నో రకాల పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే కాలంలో అండగా నిలవాలని సర్పంచ్ కోరారు. ఉప సర్పంచ్ రజిత, రాజేందర్, మోహన్, సారయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

కాటారం: విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆల్ ఇండియా శ్రీవిరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు వంగల దేవేంద్రాచారి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణులకు ఆర్థిక చేయూతను అందించేందుకు నిధులు కేటాయించడం హర్షనీయం అన్నారు. విశ్వకర్మ వికాస్ యోజన పథకాన్ని పార్లమెంట్‌లో మొదటిసారి ప్రకటించడంపై ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి సీతారామన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

‘ఉపాధిహామీ’ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామయ్య

చిట్యాల: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా కల్పిస్తున్న పనులను ప్రజలు సద్వినియోగం చేకోవాలని ఎంపీడీఓ రామయ్య అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని జడల్‌పేట, వెంచరామి గ్రామాలలో అయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన ఉపాధిహామీ పనులపై అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాలలో చేపట్టే పనుల వివరాల ఆధారంగా కూలి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. ఏపీఓ అలీమ్, సర్పంచ్‌లు కామిడి రత్నాకర్ రెడ్డి, కచ్చు మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు, మెట్లు, కూలీలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



భూపాపల్లి అర్బన్: విద్యార్థిని అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు



ములుగు రూరల్: జాకారంలో..

భూపాలపల్లి అర్బన్: మండలంలోని పెద్దపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నక్క అంజలి జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం పాఠశాల ఆవరణలో అంజలిని సర్పంచ్ మొండయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ సతీష్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12 వరకు బీహార్‌లో జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో షాట్ పుట్ విభాగంలో ప్రతిభకనబర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహిపాల్‌రెడ్డి, పీఈటీ జయపాల్ పాల్గొన్నారు.

ములుగు రూరల్: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని జాకారం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జాలూరి యాదగిరి తెలిపారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి రాకేష్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 12వ తేదీన బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో రాకేష్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, పీడీ రవి, పీఈటీ భాస్కర్, రాంరెడ్డి, సత్యం, రాంచంద్రం, సదయ్య, మహేష్ పాల్గొన్నారు.

11న మెగా లోక్ అదాలత్

గణపురం: ఈ నెల 11వ తేదీన జేఎఫ్‌సీఎం(పీడీఎం)భూపాలపల్లి జిల్లా కోర్టులో మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రజలు ఏమైనా కేసులు ఉంటే లోక్ అదాలత్‌లో రాజీ పడి పరిష్కారం చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, భూతగాదాలు, వివాహానికి సంబంధించిన సమస్యలు, దొంగతనం కేసులు లోక్ అదాలత్‌లో రాజీపడి పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్‌అదాలత్‌లో రాజీపడే ఇరు వర్గాల వారు రెండు పాస్ ఫొటోలతో పాటు ఆధార్‌కార్డును తీసుకొని కోర్టులో హాజరు కావాలని పేర్కొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం



నగదు అందజేస్తున్న విద్యార్థులు

మల్హర్: మంచిర్యాల జిల్లా సీసీ కాలనీకి చెందిన శ్రీసాయి అనాథ వృద్ధాశ్రమానికి మండలంలోని కొయ్యూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు రూ.2051 నగదును శనివారం విరాళంగా అందజేశారు. విద్యార్థులు ఇంటిటా తిరుగుతూ.. సేకరించిన నగదును హెచ్‌ఎం రమేశ్ చేతుల మీదుగా ఆశ్రమ జాయింట్ సెక్రటరీ వాసుకు అందజేశారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గం..



మమత, చైర్‌పర్సన్

కాటారం: కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఖరారైంది. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ రఘునందన్ రావు నూతన కమిటీ జాబితాతో కూడిన ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన పెండ్యాల మమత, వైస్ చైర్మన్‌గా మహాముత్తారం మండలానికి చెందిన రాధారపు స్వామి, సభ్యులుగా అనుముల శంకర్, కొండగొర్ల వెంకటస్వామి, పెద్దింటి మల్లయ్య, కుమ్మరి జయలక్ష్మి, గోనె ముకుందం, మందల లక్ష్మారెడ్డి, రేగొండ రాజేంద్రప్రసాద్, తనుగుల సమ్మయ్య, ముదురుకోళ్ల రవి, ఇనుకొండ రాజిరెడ్డి, నరహరి విజయ్‌సాగర్‌రెడ్డి, నడిపెల్లి భారతి, పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, వ్యవసాయశాఖ ఏడీఏ, కాటారం సర్పంచ్ తోట రాధమ్మను సభ్యులుగా నియమించారు.

మూడోసారి మహదేవపూర్‌కే..

కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్‌గిరి ముచ్చటగా మూడోసారి మహదేవపూర్ మండలానికి దక్కింది. ఇప్పటికి రెండు పర్యాయాలు వరుసగా మహదేవపూర్ మండలానికి చెందిన నాయకులు చైర్మన్‌గా కొనసాగగా మూడవ సారి సైతం అధికార పార్టీ నాయకులు ఆ మండలానికే చైర్మన్ పదవి కట్టబెట్టారు. మహదేపూర్ మండల నాయకులు చైర్మన్‌గా నియమితులవడంపై మండల ప్రజలు, రైతులు, పార్టీల నాయకుల నుంచి కొంతమేర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి.

ఆర్థికసాయం



ఆర్థిక సాయం చేస్తున్న సభ్యులు

చిట్యాల: మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌లో పనిచేస్తున్న నీరటి ఓదెలు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి శ్రీరామ సహకార సంఘం చిట్యాల సభ్యులు శనివారం ఆర్థిక చేయూతనిచ్చారు. మృతుడి స్వగ్రామం మొగుళ్లపల్లిలోని ఇంటికి వెళ్లి అతడి భార్య అమృతమ్మ, కోడలు సుమలతకు రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బిల్ల సత్యనారాయణ రెడ్డి, చిప్ప విశ్వం, కోశాధికారి, సామలరాజేందర్, ఆడిట్ సభ్యులు, వెల్దండిసత్యనారాయణ, బుర్ర చక్రపాణి గౌడ్ పాల్గొన్నారు.

బూత్ కమిటీలను పూర్తి చేయండి

టేకుమట్ల(రేగొండ): గ్రామాల్లో బూత్ కమిటీలను పూర్తి చేయాలని బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 10 నుంచి గ్రామాల్లో కార్నర్ మీటింగ్‌లను ఏర్పాటు చేసుకుని గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో భూపాలపల్లి గడ్డపై బీజేపీ జెండా ఎగురవేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ చాడ రఘునాద్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతు నిశీధర్‌రెడ్డి ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందిస్తున్న యూత్ నాయకులు

భూపాలపల్లి రూరల్: మండలంలోని గోర్లవీడు గ్రామంలో తంగళ్ల పల్లిరంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి గ్రామంలోని హెల్పింగ్‌హ్యాండ్ యూత్ ఆధ్వర్యంలో శనివారం బియ్యంతో పాటు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు చిదురాల రవివర్మ, మామిడి తర్నాకర్, శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ చిత్తడినేల దినోత్సవం సందర్భంగా ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్, సొసైటీ ఇన్‌చార్జ్ దామోదర్, వన సేవ సంస్థ బాధ్యులు నరేష్, పర్యావరణవేత్త చంద్రశేఖర్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రఘు, శర్మ, సత్యనారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంగపేట: వ్యవసాయానికి కోతలు లేని నాణ్యమైన విద్యుత్ అందించాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు, హాథ్ సే హాథ్ జోడో యాత్ర మండల ఇన్‌చార్జ్ గుమ్మడి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్రీ ఫేజ్ కరెంటు కోతలను నిరసిస్తు మండలంలోని మల్లూరు 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ.. వ్యవసాయానికి ఉచిత 24 గంటల త్రీ ఫేజ్ కరెంటు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేడు కనీసం 06 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ హామీలను నమ్మి రైతులు పంటలు సాగు చేస్తే కరెంటు కోతలతో సాగు నీరందక ఎండిపోతున్నాయన్నారు. సమయానికి కరెంటు సరఫరా లేక పంటలు ఎండిపోయి, పండించిన పంటకు గిట్టు బాటు ధర రాకపోవడంతో అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా వెంటనే ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మామీలను వెంటనే అమలు పర్చాలని డిమాండ్ చేవారు. కార్యక్రమంలో బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరెందర్, నర్సయ్య, దామెర సారయ్య ఉన్నారు.

ఆర్‌ఐ బదిలీ

మహదేవపూర్: మండలంలోని కాళేశ్వర క్లస్టర్‌లో పనిచేస్తున్న ఆర్‌ఐ రాజశేఖర్‌ను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పీడీఎఫ్ బియ్యం పట్టుకొని తక్కువ చూపెట్టడంతో అతనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు అందిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు ఆర్‌ఐ రాజశేఖర్‌ను పలిమెల మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పలిమెల ఆర్‌ఐ జగన్మోహన్‌రెడ్డిని మహదేవపూర్‌కు బదిలీ చేశారు.

బీజేపీ జెండా ఎగరాలి

వెంకటాపురం(కె): గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ జెండా ఎగరాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు అట్లూరి రఘురామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగే శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి లక్ష్మీ, కృష్ణమూర్తి, శ్రీనాథరావు, లక్ష్మిపతి, ప్రసాద్, ఈశ్వరావు, హేమసుందర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న తస్లీమా మహ్మద్

ములుగు రూరల్: మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన మోలుగురి సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమామహ్మద్ శనివారం పరామర్శించి సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఆమె వెంట ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

కేంద్ర పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు



మాట్లాడుతున్న వెన్నంపల్లి పాపయ్య

కాళేశ్వరం: కేంద్ర ప్రభుత్వం పథకాలు, నిధులతో రాష్ట్రాన్ని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెబుతుందని బీజేపీ రాష్ట నాయకుడు, ప్రజాచైతన్యయాత్ర ప్రముక్ వెన్నంపల్లి పాపయ్య అన్నారు. శనివారం కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలోని ఊట్లపల్లి పోచమ్మ దేవాలయం నుంచి మంథని బీజేపీ ఇన్‌చార్జ్ చందుపట్ల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాచైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు (ఆదివారం) యాత్ర ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తు, రాష్ట ప్రభుత్వం వైఫల్యాలను వివరించేందుకు బీజేపీ శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటింటికి, గడపగడపకు వెళ్లి నియోజకవర్గ సమస్యలను తెలుసుకొని పరిష్కారించేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యకర్తలు యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఐదు మండలాల పరిధిలో ప్రజాచైతన్య యాత్ర సాగుతుందని ఆదివారం మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొననున్నట్లు వెల్లడించారు. బీజేపీ నాయకులు దుర్గం తిరుపతి, మల్కమోహన్‌రావు, గీస సంపత్‌కుమార్, ఆకుల శ్రీధర్, విజయారెడ్డి, నాంపెల్లి రమేష్, సిరిపురం శ్రీమాన్, సమ్మయ్య, బొల్లం కిషన్, గోర శ్రీకాంత్, దేవయ్య, రాజేందర్, పిలుమారి సంపత్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్: ఎమ్మార్పీఎస్(టీఎస్) ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిండెంట్ రేనుకుంట్ల మహేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ధర్నాకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. దళితబంధు ఎంపిక రాజకీయ నాయకులతో కాకుండా పారదర్శకంగా అధికారులతో చేయించాలన్నారు. దీంతో అర్హులైన పేద దళితులకు న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లో చేయనున్న ధర్నాను జిల్లాలోని దళితులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్, సుమన్, రేనుకుంట్ల నరేష్, సాల్మాన్‌రాజు, సందీప్ పాల్గొన్నారు.

8నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర



చల్ల నారాయణరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న సభ్యులు

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామంలో ఈ నెల 8 నుంచి 11వరకు మినీ సమ్మక్క–సారలమ్మ జాతర నిర్వహించనున్నట్లు జాతర కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శనివారం జాతరకు సంబంధించిన కరపత్రాలను ముద్రించి కాటారం, మహదేవపూర్, మల్హార్ మండలాల్లోని వివిధ పార్టీల నాయకులకు జాతరకు రావాలని ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవార్ల గద్దెల వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాతరలో కనుకునూర్, బోర్లగూడెం గిరిజన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు లక్ష్మీదేవర బృందంచే విన్యాసాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రాజేష్

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో నేతకాని మహార్‌కుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) నిర్వహించనున్న సమావేశానికి నేతకాని కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పరిరక్షణ కమిటీలు, అన్ని రకాలు అనుబంధ సంఘాల కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు జవ్వాజి తిరుపతి, ప్రదీప్, సత్యనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గం రాధ తదితరులు పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి యోజనతో ఆర్థిక భరోసా

మల్హర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజనతో బాలికలకు ఆర్థిక భరోసా కలుగుతుందని శనివారం తాడిచర్ల బ్రాంచ్ ఇన్‌చార్జ్ పోస్ట్‌మాస్టర్ రమేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదేళ్లలోపు వయస్సు గల బాలికల పేరిట సుకన్య సమృద్ధి ఖాతా తెరవచ్చని, ఒక కుటుంబం నుంచి గరిష్ఠంగా ఇద్దరు బాలికలు ఖాతాలు నిర్వహించుకోవచ్చని వెల్లడించారు. ఈ పథకం కింద 7.6 శాతం వడ్డీ లభిస్తుందన్నారు. ఈ పథకంలో పెట్టే పెట్టుబడి మొత్తంపై ఆదాయ పన్నుచట్టం సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలు పొందవచ్చని చెప్పారు. ఆర్థిక సంవత్సరంలో రూ.1000కి తగ్గకుండా రూ.1.50 లక్షలకు మించకుండా డిపాజిట్ చేయవచ్చని పేర్కొన్నారు. 21 సంవత్సరాలు వచ్చిన తర్వాత మెచ్యూరిటీ లభిస్తుందని వివరించారు. ఈ పథకాన్ని బాలికల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్‌ఎస్‌యూఐ నాయకుల రాస్తారోకో

భూపాలపల్లి అర్బన్: హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించగా అరెస్టు చేసిన ఎన్‌ఎస్‌యూఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు అంబేడ్కర్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టేవాడ సురేష్ మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన పోలీసు నియమకాల్లో జరిగిన అవకతవలపై విచారణ చేపట్టాలని, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా అరెస్టు చేసి 24 గంటలు గడుస్తున్న విడుదల చేయకుండా ఆచూకి కూడా తెలపడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యరంగాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, అనూష్, రాజు, శాస్త్రి, నవీన్, తిలక్‌లు పాల్గొన్నారు.

సాక్షి
దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274